# సీమవార్త

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 ఆదివారం 6 సెప్టెంబర్ 2026


## కలెక్టర్ చేతులతో... అనసూయమ్మ కు అవార్డు.

**టీచర్స్ డే నాడు కలెక్టర్ చేతుల మీదుగా... ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వైనం.**

గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త.



తను బోధించే జీవశాస్త్రంలో విద్యార్థులకు విద్య బోధించడం లో జీవం పోసి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కించుకున్నారు గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించే అనసూయమ్మ. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పుట్టపర్తిలో శనివారం కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అనసూయమ్మ ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు టిడిపి నేత, గోల్డ్ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ భార్య అనసూయమ్మ తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు నాలో మరింత బాధ్యతను పెంచిందని రాబోవు రోజుల్లో తన విద్య బోధనలో మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి, డిఇఓ కిష్టప్ప, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్జెడి సామిల్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో వెలుగులు

# నింపేది గురువే..!!

.....శ్రీ సత్యసాయి జిల్లాలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

....54 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రదానం.

.....పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, సెప్టెంబర్,05: సీమ వార్త

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జగరాజుపల్లిలోని మంగళకర ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్‌లో జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవం మరియు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సమాజంలో మరే ఇతర వృత్తికీ లేని అత్యున్నత గౌరవం, ప్రాధాన్యత ఉపాధ్యాయులకు ఉన్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువులదే ప్రధాన పాత్ర అని కొనియాడారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చూపిన బాటలో నడుస్తూ, విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నిరుద్యోగుల కోసం - మిగతా3లో










## 'విద్యాచక్రం' సైకిళ్లు పరుగులు..!!

--విద్యార్థుల కష్టాలను చూసి చలించిపోయా.. అందుకే ప్రేమతో సైకిళ్ల కానుక

--కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌తో 114 చెరువులకు సాగునీరు

బీటీపీని పూర్తి చేసి కళ్యాణదుర్గం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం

--రూ.179 కోట్లతో ఇంటింటికీ కుళాయి పథకం ప్రారంభించాం

--రైతులకు లోఓల్టేజీ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం:

--ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెల్లడి




## ఢిల్లీ నుంచి వచ్చిన విష్ణుకు..

# గల్లీలో ఘన స్వాగతం..!!

... బిజెపిలో జాతీయ పార్టీ విభాగాల సహా సమన్వయకర్త గా... సొంతూరికి విష్ణువర్ధన్ రెడ్డి రాక.

.... గోరంట్ల మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో.. ఘనస్వాగతం పలికిన కూటమినేతలు.

..... విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ లకు గజమాలతో సన్మానించిన ... మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ.

విష్ణును పూలమాలలతో సన్మానించిన టిడిపి సుధాకర్ రెడ్డి, నిమ్మల శ్రీధర్, జనసేన సంతోష్, సురేష్.

.... బిజెపి కష్టపడే కార్యకర్తను... గల్లి నుంచి ఢిల్లీ దాకా తీసుకెళ్తుంది.

గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త.

భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ కమిటీల ఎంపిక లో కదిరికి చెందిన సీనియర్ బిజెపి యువ నేత విష్ణువర్ధన్ రెడ్డికి అధిష్టానం ప్రాధాన్యత ఇస్తూ జాతీయ కమిటీలో పార్టీల విభాగంలో సహా సమన్వయకర్త గా నియమించిన నేపథ్యంలో మొదటిసారిగా ఢిల్లీ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి స్వగ్రామానికి వచ్చారు. ఈ నేపథ్యంలో మార్గమధ్యంలోని గోరంట్ల పట్టణంలో మండల బిజెపి శాఖ అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ అధ్వర్యంలో విష్ణువర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ వద్ద కు రాగానే పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కు మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ గజమాలతో సన్మానించారు. అనంతరం బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డిని గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు - మిగతా3లో



సీమ వార్త
తెలుగు దినపత్రిక

# గురువు బోధనాతోనే విద్యార్థికి జ్ఞానం.






....బెస్ట్ యూనివర్సిటీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

**గోరంట్ల, సెప్టెంబర్ 5 సీమ వార్త** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని శనివారం బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలు, వ్యక్తిత్వం మరియు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల అమూల్యమైన పాత్ర గురించి వివరించారు. ఈ వేడుకల్లో భాగంగా, గౌరవ, కృతజ్ఞతలకు చిహ్నంగా బెస్ట్ఐయూ విద్యార్థులు ఛైర్మన్,మాజీ ఐఏఎస్ అధికారి శ్రీ భరత్ లాల్ మీనాలికు పదపూజలి నిర్వహించారు. పదపూజలో పాల్గొన్న విద్యార్థులను శ్రీ మీనా ఆశీర్వదించి, బోధనా సంప్రదాయాన్ని గౌరవించిన వారి చర్యను అభినందించారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భరత్ లాల్ మీనాలి ఒక విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పరివర్తనాత్మక పాత్రను నొక్కిచెప్పారు. ఒక తల్లి బిడ్డకు జన్మనిచ్చి, ప్రేమతో, శ్రద్ధతో పెంచి పోషిస్తుండగా, ఆ బిడ్డ పాఠశాలలో అడుగుపెట్టిన తర్వాత, ఉపాధ్యాయులే విద్యార్థి యొక్క జ్ఞానాన్ని, నైపుణ్యాలను, విలువలను, మరియు వ్యక్తిత్వాన్ని పెంపొందించి, అభివృద్ధి చేస్తారని, తద్వారా వారు సంతోషకరమైన, అర్థవంతమైన, మరియు సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి వీలు కల్పిస్తారని ఆయన అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్య నిరంతరం రూపాంతరం చెందుతోందని, బోధనా పద్ధతులు కూడా సాంప్రదాయ తరగతి గది బోధన నుండి డిజిటల్ మరియు సాంకేతికత ఆధారిత అభ్యాసానికిలి పరిణామం చెందాయని ఆయన గమనించారు. నేటి విద్యార్థులకు సమర్థవంతంగా బోధించి, వారిని ప్రేరేపించడానికి ఉపాధ్యాయులు అధునాతన బోధనా పద్ధతులకు మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు నిరంతరం తమను తాము అనుగుణంగా మార్చుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. ఛాన్సలర్ డాక్టర్ రూప వాసుదేవన్ బోధనా సిబ్బంది అందరికీ తన హృదయపూర్వక ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వేడుకలను ఘనంగా మరియు చిరస్మరణీయంగా నిర్వహించినందుకు నిర్వాహకులను, అధ్యాపక బృందాన్ని మరియు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా, బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీకి చెందిన పండితులు మరియు విద్యార్థులు, విశ్వవిద్యాలయం యొక్క విద్యాభివృద్ధికి ఆమె అందించిన నాయకత్వానికి మరియు కృషికి తమ గౌరవాన్ని, కృతజ్ఞతను తెలియజేస్తూ వైస్ ఛాన్సలర్, డాక్టర్ కె. నాగ జ్యోతి ని సత్కరించారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. నాగ జ్యోతిలి బోధనా సిబ్బంది అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులే సమాజానికి నిజమైన స్తంభాలు అని ఆమె నొక్కి చెప్పారు. విజయవంతమైన వృత్తిని నిర్మించుకోవడానికి, సమాజానికి అర్థవంతంగా దోహదపడటానికి విద్యార్థులకు అత్యాధునిక జ్ఞానం, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు మరియు అవసరమైన సామర్థ్యాలను అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని ఆమె ఉద్ఘాటించారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. ఇమ్మాన్యుయేల్ విద్యా రంగంలో మారుతున్న పరిస్థితుల గురించి మాట్లాడుతూ, వినూత్న బోధనా పద్ధతులు మరియు ఆధునిక బోధనా శాస్త్రాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ వేడుకలలో డీన్ అకాడమిక్స్ డాక్టర్ రామ్ గోపాల్ మోపురి, సీట్ డీన్ డాక్టర్ ముని బాబు ఎం, కేసర్ డీన్ డాక్టర్ వందన, స్కూమీ డీన్, అధ్యాపక బృందం, పండితులు మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

# బాలిక భవిష్యత్తు కోసం....
# బేటీ బచావో, బేటీ పడావో.

.... పులేరు హైస్కూల్లో బాలికల రక్షణ అంశంపై అవగాహన.

.... ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.



**గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త** గోరంట్ల మండలం లోని పూలేరు జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల రక్షణ, విద్య, సాధికారత, సమాన అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలికల పట్ల సమాజంలో ఉన్న వివక్షను తొలగించి, వారికి అబ్బాయిలతో సమానంగా విద్య, ఆరోగ్యం, భద్రత, అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా బాలికలకు విద్య యొక్క ప్రాధాన్యత, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, సురక్షితమైన బాల్యం, హక్కులు, ఆత్మవిశ్వాసం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి బాలిక తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఉన్నత విద్యను అభ్యసించి, తనకు నచ్చిన రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. బాలికలకు విద్య అందించడం ద్వారా వారు ఆర్థికంగా, సామాజికంగా స్వావలంబులుగా మారడమే కాకుండా, కుటుంబం మరియు సమాజ అభివృద్ధికి కూడా దోహదపడతారని తెలిపారు. అలాగే బాలికలపై జరిగే బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, లైంగిక వేధింపులు, వివక్ష వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాలికలకు ఏదైనా సమస్య ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. “బాలికను కాపాడుదాం -- బాలికను చదివిద్దాం -- బాలికను ఎదగనిద్దాం” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరికీ చేరేలా కార్యక్రమం నిర్వహించారు. బాలికలు కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, బాలికల అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి అరుణ మాధురి , అంగన్వాడి కార్యకర్త శాంతమ్మ,సహాయకురాలు మంజుల పాల్గొన్నారు.

# దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ



**పులివెందుల సెప్టెంబర్ 5 (సీమ వార్త)** చవ్వా వెంకటసుబ్బారెడ్డి కుమారుడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా, వ్యాపారదక్షత కలిగిన సమర్థుడైన పారిశ్రామికవేత్తగా, విజయ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ను స్థాపించి, మైనింగ్, కన్ స్ట్రక్షన్ తదితర రంగాలలో తనదైన శైలిలో రాణించి, ఎంతో మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించి, పులివెందులలో విజయ హోమ్స్ గేటెడ్ కమ్యూనిటీ నిర్మించి, నాణ్యమైన అదునాతన భవనాలను, ఎగువ మధ్యతరగతి వర్గాల కొరకు ఆధునిక సాంకేతికతతో కూడిన గృహాలను నిర్మించి విజయవంతమైన వ్యాపారవేత్తగానే కాకుండా, తాను సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని, సమాజసేవ, ఉచిత తాగునీటి సరఫరా, నిరుపేదలు, అనాధలు, వికలాంగులకు సేవాకార్యక్రమాల రూపంలో సాయమందించే వారని, చవ్వా కుటుంబ వినీలాకాశంలో వెలుగొందే ధృవతారగా ఆయన చిరస్మరణీయంగా నిలిచిపోతారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల బాధ్యులు వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.. ప్రముఖ పారిశ్రామిక వ్యాపారవేత్త దివంగత చవ్వా విజయశేఖరరెడ్డి 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, వారికుటుంబసభ్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరురోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవన్ లో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, హాలు గంగాధరరెడ్డి, పార్నపల్లి కిషోర్ లతో కలిసి విజయ శేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చవ్వా కుటుంబసభ్యులు సమకూర్చిన నిత్యావసర సరుకులను 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. స్వర్గీయ విజయశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం వికలాంగులకు చేయూతనందించిన ఆయన సతీమణి సునీతమ్మ, కుమారుడు చవ్వా దుష్యంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు రఘునాథరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పులివెందుల బాధ్యులు వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లేపు వరప్రసాద్, పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు హాలు గంగాధరరెడ్డి, పార్నపల్లె కిషోర్, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఖి

## ఓటర్లకు వ్యవస్థీకృత విద్య మరియు ఎన్నికలలో భాగస్వామ్యం ర్యాలీ.

.... తాసిల్దార్ మధు నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.




**గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త.** అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ గోరంట్ల మండల తహసీల్దార్ మధుసూదన్ ఆధ్వర్యంలో ఎస్పీవీఎం కాలేజ్ విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల టీడీపీ కన్వీనర్ బాలక్రిష్ణ చౌదరి,ఎంపీడీవో కమలా బాయి,సుధాకర్ రెడ్డి, సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు గిరిధర్ గౌడ్,అజ్మతుల్లా,భరత్ కుమార్,శ్రీశైలం శ్రీనివాసులు,సచివాలయ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## అవార్డు గ్రహీత తనూజ్ కు తోటి ఉపాధ్యాయుల సత్కారం.

....కోరేవాండ్ల పల్లె పాఠశాలలో సత్కారం... హాజరైన డిప్యూటీ.



**గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త.** కోరేవాండ్ల పల్లి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు తనూజ్ కుమార్ ని పాఠశాల బృందం ఘనంగా సన్మానించారు. మండలం కోరేవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పని చేయుచున్న శ్రీ తనూజ్ కుమార్ శనివారం శ్రీ సత్య సాయి జిల్లా లో ఉపాధ్యాయ దినోత్సవం నాడు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఎంఎల్ సి రాం భూపాల్ రెడ్డి , పల్లె రఘునాథ్ రెడ్డి , ఆర్ జె డి శామ్యుల్, డీఈవో క్రిష్టప్ప గారు డిప్యూటీ డీఈవో జాన్ రెడ్డెప్ప సమక్షంలో అవార్డ్ అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సుధాకర్ రెడ్డి సూచన తో... ఇంచార్జ్ హెడ్ మాస్టర్ మాధవీ లత ఆధ్వర్యంలో పాఠశాల లో సత్కరించారు అలాగే జిల్లా వేదిక గా జరిగిన ఈ కార్యక్రమం లో పాల్గొని ఉపాధ్యాయినిలు శ్రీమతి నాగరత్న, కృష్ణవేణి,ఫరీదా బేగం, సాయి సుధ మరియు శ్రీదేవి ఉపాధ్యాయ బృందం భాస్కర్ , త్రివిక్రమ్ వారి కుటుంబానికి సన్మానం చేసిన ఈ కార్యక్రమం లో విద్యార్థి బృందం పాటల తో తమ అభిమానాన్ని తెలిపి అందరికీ స్వీట్స్ పంచి అభినందనలు తెలిపారు

## గురువు అందించే విద్య.... విద్యార్థికి విలువ కట్టలేనిది.

.... ఎస్ ఎ టి ఎస్ జూనియర్, ఏ ఎన్ కే డిగ్రీ కాలేజీల్లో కార్యక్రమాలు.





**గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త.** గౌరింట్లలోని ఎస్ ఏ పి ఎస్ జూనియర్ కళాశాల మరియు ఏఎంకే డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తెంపుల లక్ష్మీనారాయణ ని కళాశాల లెక్చరర్లు, విద్యార్థుల బృందం కలసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ప్రిన్సిపాల్ డా. సూర్యనారాయణ ని, సీనియర్ అధ్యాపకులు మూరురు రమేష్ ని, మంచాల రామాంజ నేయులుని, జి. రామకృష్ణ ని మరియు కళాశాల అధ్యాపక బృందాన్ని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కెంపుల లక్ష్మీనారాయణ , సూర్యనారాయణ , రమేష్ మరియు ఇతర లెక్చరర్లు ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు (స్వీట్స్) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు జి. రామాంజనేయులు, జయప్రకాష్, టి. నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

## భవాని రవి చేతుల మీదుగా... రాయల్ మురళి జన్మదిన వేడుకలు.




**అనంతపురం సెప్టెంబర్ 05 సీమ వార్త.** అనంతపురం జిల్లా జనసేన పార్టీ నాయకులు రాష్ట్ర కార్యక్రమాల కమిటీ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ కార్యాలయంలో రాయల్ మురళి జన్మదిన ఘనంగా జరిగాయి భవాని రవికుమార్ తో పాటు గళ్ళ హర్ష సాయి సంపత్ రాయల్ నాయుడు పసుపులేటి గిరి రాయల్ చిన్న విజయ్ మహమ్మద్ రఫీ పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా రాయల మురళిని సన్మానించారు.

## జే ఎల్ మురళి రాయల్ ఆధ్వర్యంలో... రాయల్ మురళి బర్త్ డే వేడుకలు.



**అనంతపురం సెప్టెంబర్ 05 సీమ వార్త.** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె.ఎల్.మురళీధర్ ఆధ్వర్యంలో స్నేహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ రాయల్ మురళీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన ప్రజాసేవా దృక్పథం, పార్టీ పట్ల అంకితభావం, సామాజిక సేవలను పలువురు నాయకులు కొనియాడారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ డా॥ జె. ఎల్. మురళీధర్ మాట్లాడుతూ, శ్రీ రాయల్ మురళీ గారు మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని శ్రీ రాయల్ మురళీ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో... రాయల్ మురళి జన్మదిన వేడుకలు.



**అనంతపురం సెప్టెంబర్ 5 సీమ వార్త.** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళి జన్మదిన సందర్భంగా అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో వడ్డే వెంకట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కొండవీటి సుధాకర్ నాయుడు కూచి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా కేర్ కట్ చేసి రాయల మురళికి గజమాలవేసి సన్మానించి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిపారు ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కుంచపు వెంకటేష్ శ్రీనాథ్ రెడ్డి మహమ్మద్ రఫీ బొమ్మినేని శివ చిత్రాల శ్రీకాంత్ లోకనాథ్ రెడ్డి వడ్డే హరికుమార్ విరాట్ తదితరులు హాజరై ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రములను పరిశీలించిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు

**యాడికి మండలం ఆరోగ్యకేంద్రం లో మరియు రాయలచెరువు ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి**




**యాడికి సెప్టెంబర్ 05 ( సీమ వార్త )** సాధారణ తనిఖీలో భాగంగా శనివారము మండల కేంద్రమైన యాడికి మరియు రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలను పరిశీలించడం జరిగినది యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (గ్రానజ) ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఆబీనూ) కార్యక్రమం ద్వారా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (జుఎ=) అమలు పైలట్ ప్రాజెక్టు గురించి డాక్టర్లు పరమేశ్వర్ సాయి సుమంత్ రెడ్డిని అడిగి కార్యక్రమం అమలును సమీక్షించదం జరిగినది ఈ సందర్భంగా పౌరుల నమోదు వారి వైద్య చరిత్రను నమోదు చేసి దీర్ఘకాలిక సమస్యలను ఎలక్ట్రానిక్ ఆరోగ్య రికార్డుల ను పరిశీలించడం జరిగినది సందర్శన సందర్భంగా పైలట్ ప్రాజెక్టు పురోగతిని అలాగే ప్రాథమిక స్థాయిలో డిజిటల్ ఆరోగ్య సేవల అమలును మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించారు అలాగే వార్డులో ఉన్న బాలింతను కలిసి తనకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీయడం జరిగింది అలాగే ల్యాబ్లో రికార్డును పరిశీలించడము మందులు రికార్డ్ లను పరిశీలించడం జరిగినది ఈ ప్రోగ్రాం నందు డాక్టర్ మనోజ్ కుమార్ ఇంచార్జ్ జిల్లా మలేరియా అధికారి అనంతపూర్ డాక్టర్ పరమేశ్వర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పనిచేయుచున్న సిబంది పాల్గొనటం జరిగినది. మరియు రాయలచెరువు వైద్య సిబ్బంది డాక్టర్ మనోజ్ కుమార్ ఇన్చార్జిల్లా మలేరియా అధికారి అనంతపూర్ డాక్టర్ దేవరాజు డాక్టర్ అయ్యప్ప మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పనిచేయుచున్న సిబ్బంది పాల్గొనడం జరిగినది

## హెడ్ కానిస్టేబుల్ గా నియామితులైన కానిస్టేబుల్ రామాంజనేయులు రెడ్డి



**యాడికి సెప్టెంబర్ 5 ( సీమ వార్త )** యాడికి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుగా విధులు నిర్వహిస్తు సేవలందించిన రామాంజనేయులు రెడ్డి హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందినారు ఈ సందర్భంగా యాడికి పోలీస్ సిబ్బంది ఇతరులు అభినందించడం జరిగింది. కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎంతగానో సేవలు అందించిన రామాంజనేయులు రెడ్డికి యాడికి మండల ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు ఇలాంటి పదోన్నతులు మరెన్నో పొందుకోని మంచి సేవలు అందించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు

## డీ పట్టా భూముల అమ్మకం - రెవెన్యూలో భారీ అవినీతి?

**వారసత్వ ధృవీకరణ లేకుండానే ఎన్ఓసీలు - రూ.18 లక్షల డీల్ బట్టబయలు**

**ఆధారాలు తారుమారు - రిజిస్ట్రేషన్ నిలిపేసిన కదిరి సబ్ రిజిస్ట్రార్**

**పుట్టపర్తి, సెప్టెంబర్ 5 (సీమవార్త బ్యూరో) :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సత్యసాయి జిల్లాలో డీ పట్టా భూముల అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయని, ఇందుకు కొందరు రెవెన్యూ అధికారులే లోపాయికారిగా సహకరిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నంబులపూలకుంట తహసీల్దార్ కార్యాలయం పరిధిలో ఈ తతంగం బహిరంగ రహస్యంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలేం జరిగింది?వెలిచలమల రెవెన్యూ గ్రామం సర్వే నెం.646లో 4.54 ఎకరాల ప్రభుత్వ భూమికి 1971లో మిలటరీ వ్యక్తికి డీ పట్టా ఇచ్చినట్లు రికార్డు. 1974 నుంచి 1998 వరకు ఆ భూమి బోడెం ఓబులేష్ పేరిట సాగులో ఉన్నట్లు అడంగల్ లో నమోదై ఉంది. అయితే అసలు పట్టాదారు ఎవరు? ప్రస్తుతం అమ్ముతున్న వ్యక్తికి ఆయనకు సంబంధం ఏమిటి? వారసత్వ ధృవీకరణ, లీగల్ హెయిర్ సర్టిఫికెట్ ఉన్నాయా? అనే కనీస విచారణ లేకుండానే జిల్లా స్థాయిలో ఎన్ఓసీ మంజూరు అయినట్లు తెలుస్తోంది. ఎకరా రూ.4 లక్షల చొప్పున రూ.18 లక్షలకు బెంగళూరు పార్టీలకు అమ్మేందుకు శనివారం కదిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ పెట్టగా, అందులో పొంతన లేని ఆధారాలు, వారసత్వ రుజువు లేకపోవడంతో అప్రమత్తమైన సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ ను నిలుపుదల చేసినట్లు తెలిసింది. దీంతో భారీ బాగోతం బయటపడినట్లైంది. అధికారుల తీరుపై అనుమానాలు: డీ పట్టా భూములకు ఎన్ఓసీ ఇవ్వాలంటే క్షేత్రస్థాయి విచారణ, వారసుల నిర్ధారణ తప్పనిసరి అయినా, కొంతమంది అధికారులు తగిన మొత్తం తీసుకుని నిబంధనలను తుంగలో తొక్కుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నంబులపూలకుంట మండలంలో గత ఆరు నెలల్లో జరిగిన ఇలాంటి డీ పట్టా భూ విక్రయాలను పరిశీలిస్తే కోట్ల రూపాయల అవినీతి బయటపడే అవకాశం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విజన్ లో ఉపాధ్యాయ దినోత్సవం



**యాడికి సెప్టెంబర్ 05 ( సీమ వార్త )** స్థానిక యాడికి మండల కేంద్రంలో ఉన్న విజన్ విద్యా సంస్థల యందు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినం ను పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం ను విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా మొదట రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు తదుపరి విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్ ఆయన జీవిత చరిత్రను చెబుతూ ఆయన రాష్ట్రపతి స్థానంలో కంటే ఉపాధ్యాయ వృత్తిలో ఎక్కువ సంతృప్తి లభిస్తుందని అన్నారని,ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో ఉన్నవారికి నాంది పలికే ఏకైక వృత్తి అని, ఏ వృత్తిలో ఉన్నవారికైనా ఖచ్చితంగా గురువు ఉంటారని మనకు మొదటి గురువు అమ్మ, తల్లి వడి లోనే మొదటి విద్యాభ్యాసం జరుగుతుందని తర్వాత గురువు నాన్న అని ఆయనజీవిత విషయాలను,గమ్యాలను ఏర్పరుస్తారని తదుపరి గురువు ఉపాధ్యాయుడు అని, విద్యార్థుల భవిష్యత్తు కొరకు అనునిత్యం నేర్చుకుంటూ నేర్పిస్తూ వారి బంగారు భవితకు బాటలు వేస్తారని విజన్ విద్యార్థులకు ఉపాధ్యాయులు సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## నా సొంత బోరు నుంచి గ్రామానికి మంచినీటి సరఫరా.....



**నంబులపూలకుంట, సెప్టెంబర్ 5 (సీమవార్త):** నంబులపూలకుంట మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీడీవో పార్థసారథికి ధర్మానాయుడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మానాయుడు మాట్లాడుతూ తన జన్మగ్రామమైన మండెంవారిపల్లి ప్రజలకు ఎలాంటి కరువు పరిస్థితులు ఎదురైనా తన సొంత బోరు నుంచి మంచినీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తిన సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తన బోరు నుంచి నీటిని అందించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు సహకరించాలని కోరారు. తన సొంత బోరు నుంచి గ్రామ ప్రజలకు నీటి సరఫరా చేస్తున్న విధానాన్ని సంబంధిత అధికారులు ఎప్పుడైనా పరిశీలించవచ్చని ధర్మానాయుడు ఎంపీడీవో పార్థసారథికి వివరించారు. గ్రామ ప్రజలకు అత్యవసర సమయంలో మంచినీరు అందించడమే తన ఉద్దేశమని, దీనిని ఎలాంటి రాజకీయాలకు అతీతంగా లేదన్నారు. సేవా కార్యక్రమంగా భావిస్తున్నానని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత..వెంకట నరసప్ప కు సన్మానం.



**గోరంట్ల సెప్టెంబర్ 5 సీమ వార్త.** గోరంట్ల మండలం కాగానిపల్లె మండల ప్రాథమికోన్నత పాఠశాల లో పని చేయుచున్న వెంకట నరసప్ప శనివారం శ్రీ సత్య సాయి జిల్లా లో ఉపాధ్యాయ దినోత్సవం నాడు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన ఎమ్మెల్సీ రాం భూపాల్ రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి , ఆర్ జె డి శామ్యుల్, డిఇఓ శ్రీ క్రిస్టప్ప,డిప్యూటీ డీఈవో జాన్ రెడ్డెప్ప సమక్షంలో అవార్డ్ అందుకున్న సందర్భంగా గోరంట్ల మండల ఎం ఈ ఎఫ్ నాయకులైన రాష్ట్ర ఎం ఈ ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు సూదన్, పెనుకొండ నియోజక వర్గ ఇంచార్జ్ పెదవీరప్ప నాగరాజు, స్థానిక ఎం ఈ ఎఫ్ నాయకులు నగేష్, త్రివిక్రమ్ మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ పెద్దింటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు మండలపల్లి గంగన్న పాల్గొని అభినందనలు తెలిపారు

## సీతారాముల ఆలయ నిర్మాణ కి భూమి పూజ

**పూజ కార్యక్రమంలో పాల్గొన్న**

**టిడిపి మండల అధ్యక్షులు రమేష్ నాయుడు**



**టి సుండుపల్లి సెప్టెంబర్ సీమ వార్త** మండల కేంద్ర సమీపంలోని దిగువ గుల్లవాండ్లపల్లి నందు సీతారాముల ఆలయ నిర్మాణ భూమి పూజ నిర్వహించారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి దిగువ గుల్లవాండ్లపల్లి గ్రామస్తుల ప్రజల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా టిడిపి సుండుపల్లి మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు హాజరై భూమి పూజ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చప్పిడి రమేష్ నాయుడు కు దిగువ గుల్లవాండ్లపల్లి గ్రామస్తులు బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికినారు అనంతరం శాలవాను కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుళ్ళు వాళ్ల పల్లి గ్రామ ప్రజలు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**సోమందేపల్లి,సెప్టెంబర్ 5 సీమ వార్త** మండల కేంద్రంలోని గీతానగర్ లో ఉన్న విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మల్లికార్జున, ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి లు మాట్లాడుతూ వృత్తి పట్ల ఎలా మెలగాలి విద్యార్థులును ఎలా తీర్చిదిద్దాలని తెలియజేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకురావాలని కోరారు. విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దాలని, క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యాబోధనలు చేయాలని తెలిపారు. రాబోయే సంవత్సరాలలో కూడా మన విద్యార్థులు అన్ని రంగాల్లోను రాణించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కేకు కట్ చేసి ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేశారు.

## పంచాయతీలు వేరు చేయాలని ఎంపీడీవో కు వినతి పత్రం



**టి సుండుపల్లె సెప్టెంబర్ 5సీమ వార్త** సొంతంవారిపల్లి, గుండ్లపల్లి గ్రామపంచాయతీలను ఒకటి చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని గ్రామస్తులు ఎంపీడీవో సుధాకర్ రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో రెండు గ్రామపంచాయతీలను ఒకటిగా చేయాలని అప్పటి పాలకులు నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ స్థానికులు కోర్టుకెళ్లడంతో అప్పట్లో ఎన్నికలు ఆగిపోయాయి. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుండడంతో రెండు గ్రామపంచాయతీల ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని వేరువేరుగానే రెండు గ్రామపంచాయతీలను ఉండేలా చూడాలని వినతి పత్రంలో కోరారు. సొంటంవారిపల్లి గ్రామపంచాయతీకి చెందిన రవికుమార్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, గుండ్లపల్లి గ్రామపంచాయతీకి చెందిన గురుస్వామి నాయుడు, రాజగోపాల్ నాయుడు, సహదేవ, వెంకటరమణ నాయుడు తదితరులు ఒకటిగా కలిసి ఎంపీడీవోకు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ శివ మహేష్ కు పదోన్నతి



**పులివెందుల సెప్టెంబర్ 5 (సీమ వార్త):** స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శివ మహేష్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి లభించింది. ఆ మేరకు జిల్లా ఎస్పీ సచికేతం విశ్వనాథ్ నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ శివ మహేష్ ను డిఎస్పి మురళి నాయక్ అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

## విద్యార్థి జీవితంలో ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయుడు కీలకం.

ఎంపీడీవో వెంకటేశు




**ధర్మవరం సెప్టెంబర్ 05, సీమ వార్త;** ప్రతి విద్యార్థి జీవితములో ఉపాధ్యాయుడు కీలకమని ఎంపీడీవో వెంకటేశు, ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి, దేశశీ గర్వించదగ్గ అత్యంత స్థానానికి నిర్వహించి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపాడని తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అయిన వసీం, నాగప్ప, హరిబాబు లు టీచర్లను బ్రహ్మకుమారి కుమారి రాధా తో పాటు ఎంఈఓ లు ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**పులివెందుల సెప్టెంబర్ 5 (సీమ వార్త):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూఈ రోజు మనందరం ఎంతో ఆనందంగా జరుపు కుంటున్నాము. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాం.ఉపాధ్యాయులు మనకు కేవలం పాఠ్యపుస్తకాలలోని విషయాలను మాత్రమే బోధించరు. మంచి వ్యక్తులుగా ఎలా ఎదగాలో, క్రమశిక్షణ, బాధ్యత, నిజాయితీ, కష్టపడి పనిచేయడం వంటి విలువలను కూడా నేర్పిస్తారు. మన జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించేవారు ఉపాధ్యాయులే. విద్యార్థినిలు మాట్లాడుతూ మన విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి, ప్రోత్సాహం మరియు ఆశీస్సులు ఎంతో ఉంటాయి. అందుకే మన ఉపాధ్యాయులను ఎల్లప్పుడూ గౌరవించాలి, వారి మాటలను పాటించాలి. విద్యార్థినిలు కేక్ కట్ చేసి టీచర్స్ అందరికీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు. శ్రీనిత,శివరామిరెడ్డి,ఓబుల్ రెడ్డి, విజయలక్ష్మి వాణి హేమ మహేంద్ర లిఖిత ప్రవళిక మస్తాన్ బి శంకరయ్య విష్ణు శ్రీవాణి కరీమున్నీసా సువర్ణ తదితరులు పాల్గొన్నారు.రి

## ధర్మవరం 48 వార్డులుగా ముసాయిదా జాబితా ప్రకటన.

మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య.



**ధర్మవరం సెప్టెంబర్ 05, సీమ వార్త;** ధర్మవరం పురపాలక సంఘం సాధారణ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ధర్మవరం పురపాలక సంఘం పట్టణంలో ప్రస్తుతం గల 40 వార్డులను48 వార్డులుగా పునర్విభజన చేయడం జరిగిందని, వాటికి సంబంధించిన ముసాయిదా జాబితాను ప్రకటించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. వారు మాట్లాడుతూ, ఈ జాబితా ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ ఆఫీసులో, తాసిల్దార్ కార్యాలయంలో,, ఆర్డీవో కార్యాలయంలో, సబ్ రిజిస్టర్ వారి కార్యాలయంలో, పట్టణంలోని అన్ని వార్డుల సచివాలయము నందు ప్రచురించడమైనదని తెలిపారు. కావున ప్రజలు తమ సలహా సూచనలను సెప్టెంబర్ 5వ తేదీ నుండి 11వ తేదీ వరకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని తెలిపారు.

## ఆర్డిటి ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసిన.... పూర్వ విద్యార్థులు....






**తనకల్లు, సెప్టెంబర్ 4 సీమవార్త న్యూస్..** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, తనకల్ మండలం గెమేనాయక్ తండా గ్రామంలో ఆర్డీటికి కి చెందిన పూర్వ విద్యార్థులు తమ సిబిటి ఉపాధ్యాయులైన బద్దె నాయక్, భాస్కర్ నాయక్ మరియు వెంకట రమణ నాయక్లను సన్మానించారు. పూర్వ విద్యార్థులు సిబిటి ఉపాధ్యాయులకు పూలహారాలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పోషించిన పాత్రను మరియు వారు అందించిన మార్గదర్శకత్వాన్ని విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఈ ఉపాధ్యాయులు మా చిన్నతనశీములో మాకు నేర్పిన పాఠాలు మా జీవితాన్ని ఈ రోజు మంచి మార్గం లో నడిపించి మాకు మంచి భవిష్యత్తు వచ్చిందన్నారు. ఆర్డిటి మా పేద ల జీవితాల్లో వెలుగు నిశీపిందనిమాకు సమాజములో గుర్తింపు తీసుకొచ్చిన ఆర్డీటికి ఎప్పటికి రుణపడి ఉంటామన్నారు. వారి జీవితాలలో జ్ఞాన జ్యోతులు వెలిగించిన ఆర్డిటి ఉపాధ్యాయులను సన్మానించడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాదకృష్ణ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నాయక్, ప్రియాంక, అంజి, హరి ప్రసాద్, రెడ్డి ప్రసాద్, బాలాజీ నాయక్, గౌతమి, సరళ తదితర విద్యార్థులతో పాటు గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

## దోభి ఘాట్ నిర్మాణానికి రూ"10 లక్షలు నిధులు మంజూరు

-- రజకుల సమస్యకు శాశ్వత పరిష్కారం



**సోమందేపల్లి సెప్టెంబర్ 5 సీమ వార్త** మండల కేంద్రంలోని నేతాజీ నగర్ లో రజకుల దోభి ఘాట్ నిర్మాణానికి రూ" 10 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు టీడీపీ మండల కన్వీనర్ వెంకటేష్ , నిరుగంటి చంద్ర శేఖర్ లు తెలిపారు. గతంలో రజకులు బట్టలు ఉతకడానికి ధోభీ ఘాట్ వద్ద నీటి సమస్య ఉన్న విషయం గురించి టీడీపీ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. వారు మంత్రి సవితమ్మ కు రజకుల సమస్యను తీసుకెళ్లగా స్పందించిన మంత్రి నీటి కోసం బోరు వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా శనివారం బోర్ వెల్ కు పూజలు చేసి ప్రారంభించారు. దోభి ఘాట్ నిర్మాణానికి రూ "10 లక్షలు మంజూరు, నీటి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపిన మంత్రికి రజకులు కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, సజ్జరాయుడు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## గురువులను గౌరవించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 05 సీమవార్త :** గురువులను గౌరవించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని లయోలా హైస్కూల్లో టీచర్స్ డే ను జరుపుకున్నారు. అనంతరం టీచర్ ప్రాధాన్యతను వారు విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విశ్రాంత ఉపాధ్యాయులైన విజయ కుమారి,రంగయ్య,గోవిందప్ప లతోపాటు లయోలా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షులు పి.శంకర్ నాయుడు, కార్యదర్శి గుంటెప్ప, ఉపాధ్యక్షులు మంజునాథ్, కోశాధికారి చంద్ర శేఖర్, అకడమిక్ డైరెక్టర్ రామక్రిష్ణ, ఆత్మీయ సహకార కమిటీ సభ్యులు జింకా చిన్నప్ప, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి:

ఎస్ఐ సతీష్,



**నల్లమాడ:సెప్టెంబర్05(సీమ వార్త):** గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్ లైన్ లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని నల్లమాడ ఎస్ఐ సతీష్ సూచించారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయం వద్ద శనివారం గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు పెట్టేవారు పోలీస్ స్టేషన్ లో ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలన్నారు.అయితే మండపాల వద్ద డీజేలుకు అనుమతి లేదన్నారు.అంతేకాక రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్ లను వినియోగించుకోవాలన్నారు.దీంతో గణేష్ ప్రతిమ ఎత్తు, బరువు,ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం చేసే తేదీ, సమయం,నిమజ్జనం చేసే ప్రాంతం,వెళ్లే తోవును పోలీసులకు ముందుగా తెలియజేయాలని కోరారు. అయితే ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.అలాగే నిర్ణీత సమయంలో నిర్దేశించిన ప్రాంతంలో మాత్రమే నిమజ్జనం చేయాలన్నారు. అంతేకాకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ హ్ట్రజూం://స్త్రుఖఅవంష్ట్రియుఖజ.అవ్/ఆన్ లైన్ లో పూర్తి వివరాలను నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేగాక నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.ఈ సమావేశంలో నల్లమాడ ఎస్ఐ సతీష్,పోలీస్ సిబ్బంది,గణేష్ ఉత్సవాల కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ డే లో విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం



**టి సుండుపల్లె సెప్టెంబర్ 5సీమ వార్త** సుండుపల్లి లోని మానవతా సంస్థ ఆధ్వర్యంలో మండలంలో విశేష సేవలు అందించిన విశ్రాంత ఉపాధ్యాయులు నాగబసిరెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, హిందీ ఉపాధ్యాయులు మహబూబ్ బాషా మరియు ప్రస్తుత ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు నాయుడుకు మానవతా డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి శాలువా మెమెంటుతో సన్మానం చేయడం జరిగిందని ఆయన తెలియజేసారు.వీరు తమ సర్వీస్ లో విద్యార్థిని విద్యార్థులకు చక్కని సేవలందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో విశేష కృషి చేసినారని వారిని గుర్తించి సంస్థ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగిందని వారు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో రెడ్డి చర్ల నాగేశ్వర మానవతా సభ్యులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను ఉపాధ్యాయులు అందించాలి.

రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ.



**ధర్మవరం సెప్టెంబర్ 05 సీమ వార్త;** క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు ఉపాధ్యాయులు అందించాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయ సింహ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన జాబిలి చాంద్ బాషా, మహమ్మద్ ఈశాక్ , హెడ్మాస్టర్ రాంప్రసాద్ ను రోటరీ క్లబ్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ నరేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నాగభూషణ, సురేష్, హరినాథ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌లో మెరిసిన పులివెందుల ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు



**పులివెందుల సెప్టెంబర్ 5 (సీమ వార్త):** రాజధాని అమరావతిలో ఇటీవల వైభవంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రథమ స్పోర్ట్స్ మరియు డ్యూటీ మీట్‌లో పులివెందుల "ట్రాఫిక్ సీఐ జి. ప్రసాదరావు" విశేష ప్రతిభ కనబరిచారు. ఈ మీట్‌లో భాగంగా నిర్వహించిన 'శాస్త్రీయ దర్యాప్తు సహాయకాలు' ఈవెంట్‌లో ఆయన కర్నూల్ రేంజ్ తరపున ప్రత్యేక జట్టు సభ్యుడిగా బరిలోకి దిగారు. నేర దర్యాప్తులో శాస్త్రీయ పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడంలో ప్రసాదరావు తన చాతుర్యాన్ని చాటుకున్నారు. ఆయన చూపిన అద్భుత ప్రదర్శనతో కర్నూల్ రేంజ్ జట్టు 'ఛాంపియన్‌షిప్ రన్నరప్'గా నిలవడంలో కీలక పాత్ర పోషించారు. ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ఆవరణలో జరిగిన ముగింపు వేడుకల్లో, స్పోర్ట్స్ ఐజీ కేవీ మోహన్ రావు చేతుల మీదుగా 'సీఐ ప్రసాదరావు' ట్రోఫీ మరియు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. దర్యాప్తు నైపుణ్యాల్లో ప్రతిభ చూపిన ఆయనను పలువురు పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## చిరంజీవి మృతిపై లోతైన విచారణ చేపట్టి న్యాయం చేయాలి



**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త** సత్య సాయి జిల్లా మడకశిర మండల పరిధిలో కర్ణాటక ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో చనిపోయిన చిరంజీవిని ఆంధ్ర ప్రాంతమైన మడకశిర పరిధిలో మృతదేహం దొరకడం వలన చిరంజీవి మృతి విషయంలో లోతైన విచారణ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మడకశిర పోలీసు వారిని శివరామకృష్ణ న్యాయవాది హైకోర్టు బహుజన చైతన్య వేదిక డిమాండ్ చేయడం జరిగినది. మృతి చెందిన చిరంజీవి తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు మడకశిర పోలీసు వారు కేసు నమోదు చేసి విచారణ చేసి తప్పకుండా బాధితులకు న్యాయం చేస్తామని పోలీసు వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక రాయలసీమ అధ్యక్షుడు చల్లపల్లి ఈశ్వర్, కోశాధికారి రాంపురం రామాంజినప్ప, జిల్లా గౌరవ సలహాదారు రంగేపల్లి కదిరప్ప, గౌరవ సభ్యులు మండ్లి రవికుమార్, మనో, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం హైపవర్ కమిటీ సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

ఎస్సీ ఎస్టీల రక్షణ, సంక్షేమం, అభివృద్ధిపై సీఎంతో చర్చ

సమీక్షలో పాల్గొన్న దళిత, గిరిజన ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు



**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త** ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు, సంక్షేమం పై జరిగిన రాష్ట్రస్థాయి హైపవర్ విజిలెన్స్ కమిటీ సమావేశం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు దళిత, గిరిజన శాసనసభ్యులు, మంత్రులు, ఎమ్మెల్సీలు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో ఎస్సీ, ఎస్టీల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలపై సీఎం సమీక్షించారు. ఎస్సీ ఎస్టీల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం 4 అంచెల కార్యాచరణను అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు కి అధికారులు వివరించారు. 2026లో 810 కేసులను ఇప్పటికే పరిష్కరించామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ముఖ్యనాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మరణానంతరం చూపును ప్రసాదిద్దాం.. నేత్రదానంపై విద్యార్థులకు అవగాహన

కాకతీయ హైస్కూల్‌లో 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం




**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 05 సీమవార్త :** 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని లక్ష్మీ చెన్నకేశవపురం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రైవేట్ కాకతీయ హైస్కూల్‌లో విద్యార్థులకు నేత్రదానం,కంటి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆప్టోమెట్రిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ అనురాధ ముఖ్యఅతిథిగా హాజరై కళ్ల ప్రాముఖ్యత,కంటి ఆరోగ్య పరిరక్షణతో పాటు నేత్రదానం ప్రాముఖ్యతను వివరించారు. మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా మరొకరికి చూపును అందించే అవకాశం ఉందని విద్యార్థులకు అవగాహన కల్పించారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఆఫీసర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కంటి ఆరోగ్యానికి సమతుల్య ఆహారం, పోషకాహారం తీసుకోవాలని,కళ్లను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని,స్క్రీన్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నేత్రదానం ప్రాముఖ్యతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఆదిశేషు,డాక్టర్ జయంత్ కుమార్,వి.జయ్ కుమార్, మలేరియా అసిస్టెంట్ శ్రీనివాసులు, కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మీనారాయణ,పాఠశాల ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, సిబ్బంది,ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు. మరణానంతరం నేత్రదానం చేసి మరొకరికి చూపును ప్రసాదిద్దామని,నేత్రదానం పై అవగాహనను సమాజంలో విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులు పిలుపునిచ్చారు.

## రెవెన్యూ అధికారులు లోపారక ఒప్పందంతోడి పట్టా పేరుతో ప్రభుత్వ భూమి అమ్మకాల?

పొంతన లేని డి పట్టా భూమిని రిజిస్టర్ చేయకుండా నిలిపివేసిన కదిరి రిజిస్టర్ అధికారి.

రూ. లక్షల్లో చేతులు మారుతున్న డిపట్ట ప్రభుత్వ భూములు..





**కదిరి, సెప్టెంబర్ 5 సీమ వార్త,** ప్రభుత్వం గతంలో డీ పట్టా పొందిన వ్యక్తులు కూడా ఆ భూమిని అమ్మ రాదంటూ నిబంధనలు ప్రవేశపెట్టారు. అయితే ఆ నిబంధనలు తుంగలో తొక్కి జిల్లా స్థాయిలోనే రెవెన్యూ అధికారులు లోపారిక ఒప్పందంతో సంబంధిత వ్యక్తితో తగిన అమౌంట్ తీసుకునిఎన్‌ఓసి అందజేస్తున్నట్టు విశ్వ నీ సమాచారం ఈ డి పట్టా ప్రభుత్వ భూములను అమ్మకాలు జోరుగా సాగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తున్నారు. ఇది సత్య సాయి జిల్లా నంబులపూలకుంట మండలంలో కొనసాగుతున్నాయి. వెలిచలమల రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 6 46 లో 4 ఎకరాల 54 సెంట్లు ప్రభుత్వ భూమిని 19 71లో ఎవరో తెలియని వ్యక్తి మిలటరీ మేనని చెప్పి డి పట్టా పొందినట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు ఆ సర్వే నెంబర్లు 19 74 నుంచి 98 వరకు సాగు చేసుకుంటున్నా బో డెం ఓబులేష్ పేరుతో రెవిన్యూ రికార్డులు నమోదయ్యాయి అయితే ప్రస్తుతం మిలిటరీ మాన్ డిపట్టా ఇచ్చారని అందుకు సంబంధించి జిల్లా స్థాయి అధికారులు ఎన్‌ఓసి మంజూరు చేశారని ఆ భూమిని మిల్టీ మ్యాన్ బంధువుల లేక మరో వ్యక్తుల అనేది నిర్ధారించకుండా ఎకరా రూ. నాలుగు లక్షలు చొప్పున మొత్తం దాదాపు 18 లక్షల విలువ చేసే భూమిని బెంగళూరుకు చెందిన వ్యక్తులకు అమ్మకాలు చేసే ప్రయత్నం చేశారు. శనివారం రోజున కదిరి సబ్ రిజిస్టర్ లో ఈ భూమికి సంబంధించి ఆధారాలు కొంతవరకు పొంతన లేకపోవడంతో సబ్ రిజిస్టర్ రిజిస్టర్ కాకుండా నిలుపుదల చేసినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి ప్రభుత్వములకు అమ్మకాలు చేయకుండా నిబంధనలు అమలు చేసి అవినీతికి పాల్పడుతున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నంబుల పూలకుంట మండలం తాహసిల్దార్ కార్యాలయంలో ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్న జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టకపోవడంలో ఆంతరమేముందని చర్చ జరుగుతుంది. గత 10 నెలలుగా భూ విక్రయాలను పరిశీలిస్తే ఇందులో ఎంత అవినీతి జరిగిందో వెలుగు చూసే అవకాశం ఉంది. ఈ విషయంపై ప్రస్తుతం బాధ్యత తీసుకున్న తాహసిల్దార్ లక్ష్మమ్మను సంప్రదించగా పై నెంబర్ మీద కొంతమంది వ్యక్తులు నా వద్దకు వచ్చారు అందుకు సంబంధించిన ఆధారాలు చూపెట్టాలని చెప్పినట్లు తెలిపారు. అయితే పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి ప్రభుత్వ భూమి అమ్మకాలు చేయకుండా నిలుపుదల చేస్తామని తెలిపారు.

## గురువులే... విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేసే మార్గదర్శకులు

-సర్వేపల్లి ట్యుటోరియల్స్‌లో ఘనంగా గురుపూజోత్సవం



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 05 సీమవార్త :** గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సర్వేపల్లి ట్యుటోరియల్స్‌లో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గురుపూజోత్సవం ప్రాధాన్యతను వివరిస్తూ ప్రసంగించారు. క్షేత్రస్థాయిలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి సరైన దిశానిర్దేశం చేస్తూ త్రికరణ శుద్ధితో విద్యాబోధన అందించే ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని వక్తలు కొనియాడారు. గురువుల బోధన కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉండాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువుల పట్ల ఉన్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, తమ జీవితాల్లో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో విలువైనదని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు విలువైన సూచనలు చేస్తూ, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ట్యుటోరియల్స్ కరస్పాండెంట్లు బిల్లే. జయశంకర్, బాలచంద్ర పాల్గొని ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, తెలుగు ఉపాధ్యాయురాలు వసుధ, వసంతలక్ష్మి, బి.అపర్ణ, చంద్రశేఖర్ రెడ్డి, అనిల్ కుమార్ పాటు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. గురువుల పట్ల గౌరవాభిమానాలను చాటుతూ నిర్వహించిన ఈ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో ముగిశాయి.

## జూటూరు రమణయ్య ను పరామర్శించిన చిలకం మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 05 సీమవార్త :** పట్టణంలోని శివానగర్‌కు చెందిన జనసేన పార్టీ నాయకులు జూటూరు వెంకటేష్ తండ్రి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రమణయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## బాలికల భద్రత పై పోలీసులు అవగాహన.




**పెనుకొండ సెప్టెంబర్ 5 సీమవార్త.** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం లో శనివారం మహిళలు, బాలికల భద్రత పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ అంకిత సురానా మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతే పోలీసులు ప్రథమ కర్తవ్యమన్నారు.మహిళలు పెస్ బుక్కులు, ఇన్స్టాగ్రామ్,సైబర్ నేరాలపై జాగ్రత్త గా ఉండాలన్నారు.అనంతరం ఆర్డీఓ ఆనందకుమార్ మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.అలాగే ఉన్నత విద్య అవలంభించి ఉజ్వల భౌవిషత్ కు బాటలు వేయాలన్నారు. అంతకు ముందు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు.

## ఘనంగా జరిగిన 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు




**ధర్మవరం సెప్టెంబర్ 05 సీమవార్త :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ నరసింహులు, ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ ఆధ్వర్యంలో 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నేత్రదానం గురించి డాక్టర్లుకు, సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించారు. నేత్రదానంలో ధర్మవరం ప్రథమ స్థానంలో ఉన్నందున స్వచ్ఛంద సంస్థలను వారు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి డాక్టర్ అనురాధ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ భాగ్యలక్ష్మి, కంటి వైద్యులు రాముడు, డాక్టర్ నజీర్, ఉరుకుందప్ప, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 05 సీమవార్త :** పట్టణంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని లయోలా పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పదవి విరమణ పొందిన రామకృష్ణ చంద్రశేఖర్ గౌడ్ అప్ప స్వామి నాగప్ప లను ఘనంగా లయోలా కరస్పాండెంట్ శంకర్ నాయుడు సన్మానించారు. కే.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదినారాయణ, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వీరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్రను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.యశోద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ కరస్పాండెంట్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు రావాలని తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనూప్ కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.ప్రణవ్ సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పాఠశాల కరెస్పాండెంట్ లక్ష్మీ కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థి ఉన్నత మార్గంలో వెళ్లాలి అంటే ఉపాధ్యాయులే కీలకపాత్ర వహించాలని తెలిపారు. అనంతరం ఎంఈఓ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రొళ్ల లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త** మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నియోజకవర్గ పరిధిలోని రొళ్ల మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శనివారం జరుపుకోవడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం లో బాగంగా 2026-27 విద్యా సంవత్సరం లో ఎక్కువ మంది విద్యార్థుల ను చేర్చుకొన్న అలపనపల్లి, కాకి, లక్కప్పునపల్లి, హెచ్. టీ హళ్లి, పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు సాయికీర్తి, నరసింహ, ప్రేమనాథ్, తిప్పేస్వామి, గంగప్ప, వెంకటేష్, నందిని, అనిల్ కుమార్ వరలక్ష్మి, మొదలైన ఉపాధ్యాయులు ను మండల విద్యాశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు సన్మానించారు. సందర్భంగా సింగల్ విండో అధ్యక్షులు దాసి రెడ్డి, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్, బి ఎస్ గురుమూర్తి, మండల కన్వీనర్ ఈరన్న , ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, కలసి ఉపాధ్యాయులు ను శాలువా మరియు పూలహారం లతో 150 మంది ఉపాధ్యాయులు ను సన్మానించారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం లో బాగంగా ఆటల పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారులు అయిన శ్రీధర్, మోహన్, లు ఉపాధ్యాయులు కు బహుమతులు అందించడం జరిగి. ఈ కార్యక్రమం లో కేజీబీ ఓ ఎస్ ఓ మున్వర్ జాన్, గురుకుల ప్రిన్సిపాల్ మైలారప్ప, అలపనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు లతా , బిజీ హళ్లి. హళ్లి ప్రధానోపాధ్యాయులు వేణుగౌడ్, హెచ్చిహళ్లిహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుజగన్ మండలం లో గల ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత, గురుకుల, కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధర్మవరం నిరుద్యోగ యువతకు శుభవార్త

సెప్టెంబర్ 8న మెగా జాబ్ మేళా

100కు పైగా కంపెనీలు.. రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనంతో ఉద్యోగ అవకాశాలు



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 05 సీమవార్త :** నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సెప్టెంబర్ 8న ధర్మవరంలోని సీఎన్‌బీ కళ్యాణ మండపంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో సంస్కృతి సేవా సమితి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా జరగనుంది. 100కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ విభాగాల్లో రూ. 15 వేల నుంచి రూ. 50 వేల వరకు వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. జాబ్ మేళాపై ధర్మవరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ఆదేశాల మేరకు, 8వ వార్డు బీజేపీ ఇన్‌చార్జ్ జూటూరు వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు పొందాలని జూటూరు వెంకటేష్ కోరారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చు. అభ్యర్థులు విద్యార్హతల సర్టిఫికెట్లు,ఆధార్ కార్డు,రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో హాజరుకావాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు బీజేపీ ఇన్‌చార్జ్ జూటూరు వెంకటేష్‌తో పాటు బీజేపీ కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు. జాబ్ మేళాను విజయవంతం చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందేలా సహకరించాలని వారు కోరారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయ ప్రారంభానికి భారీగా తరలిన నాయకులు



**ఓబులదేవరచెరువు (ఆగస్టు6)సీమవార్త:** కదిరిలో జరిగిన భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయ ప్రారంభ కార్యక్రమానికి ఓ చెరువు మండలం నుంచి ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. కదిరికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి... భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ విభాగాల సహాయ సమన్వయకర్తగా ఇటీవల ఎంపికైన విషయం తెలిసింది. పదవి ఎంపిక అనంతరం ఢిల్లీ వెళ్లి బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా శనివారం కదిరికి వచ్చారు. ఢిల్లీ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో కదిరి,ఓడి చెరువు, పలు ప్రాంతాలకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు బెంగళూరు విమానాశ్రయానికి వెళ్లి విష్ణువర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. బెంగళూరు విమానాశ్రయం నుంచి నేరుగా కదిరికి వచ్చిన అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా.....ఓడి చెరువుకు చెందిన సీనియర్ బిజెపి నాయకులు సున్నంపల్లి రంగారెడ్డి,ఓడిసి మండలం కన్వీనర్ వీరాంజనేయులు ల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

# కోర్టు ఆదేశాలు బేఖాతరు - నిడిమామిడి మఠంలో అక్రమ పూజలు

750 ఏళ్ల జంగమ మఠం వివాదం - ఎస్పీకి మూలమఠం ప్రతినిధులు ఫిర్యాదు

నకిలీ తాళాలతో గుడి తెరుస్తున్నారని ఆరోపణ

మఠం భూములు తన పేరుపైకి మార్చుకున్నారని ఫిర్యాదు





**పుట్టపర్తి, సెప్టెంబర్ 5 (సీమవార్త బ్యూరో) :** కోర్టు స్టేటస్-కో ఆదేశాలు ఉండగానే నిడిమామిడి జంగమ మఠంలోకి ప్రవేశించి అక్రమ పూజలు చేస్తున్నారంటూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు అందింది. నిడిమామిడి గ్రామంలోని 750 ఏళ్ల చరిత్ర కలిగిన జంగమ మఠం, వీరభద్రస్వామి దేవాలయంలో కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్నారని మూలమఠం ప్రతినిధులు ఆరోపించారు. శనివారం పుట్టపర్తి సాయి ఆరామంలో జరిగిన విలేకరుల సమావేశంలో గూళూరు మహాసంస్థానం అనుచరుడు నరసింహమూర్తి మాట్లాడుతూ పుట్టపర్తి మండలం నిడిమామిడి మఠం వివాదాస్పదంగా మారిందని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ నకిలీ తాళాలతో దేవాలయం తెరిచి అక్రమంగా పూజలు చేస్తున్నారని, మఠం భూములను తన పేరుపైకి మార్చుకున్నారని నిడిమామిడి నివాసి వీరభద్రుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. ఈ నెల 6, 7 తేదీల్లో తలపెట్టిన కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలన్నారు. చిక్కబళ్లాపూర్ జిల్లా గూళూరులోని శ్రీ నిడుమామిడి జగద్గురు మహాసంస్థానం మూల మఠమని, నిడిమామిడి జంగమ మఠం దాని శాఖా మఠమని, 12వ శతాబ్దంలో స్థాపించబడిందన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వ జీవోలు, ఎండోమెంట్ కమిషనర్ ఉత్తర్వులు ఉన్నాయన్నారు. శిథిలమైన దేవాలయాన్ని భక్తుల విరాళాలు రూ.70 లక్షలతో 2021-2025 మధ్య పునర్నిర్మించి ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రతిష్ఠ చేశామన్నారు. ఆగమోక్త పూజల కోసం పీఠాధిపతి శిక్షణ పొందిన అర్చకుడు కరిబసయ్యను నియమించారన్నారు. గతంలో వాచ్‌మెన్‌గా పనిచేసిన వీరభద్రుడు తననే అర్చకుడిగా నియమించాలని బెదిరిస్తున్నాడని, కొత్త అర్చకుడిపై దౌర్జన్యం చేశాడని ఆరోపించారు. దీనిపై పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వా.వా. 88/2025 కేసు దాఖలు చేయగా, కోర్టు 18.03.2026న యథాతథ స్థితిని కొనసాగించాలని, భక్తులకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని ఆదేశించిందని పేర్కొన్నారు. తాళం చెవులు భక్తుల వద్ద ఉన్నా కోర్టు ఆదేశానికి విరుద్ధంగా నకిలీ తాళాలతో గుడి తెరిచి పూజలు చేస్తున్నారని, దీనికి స్థానిక ఎండోమెంట్ అధికారి, పోలీసుల అండదండలు ఉన్నాయని ఫిర్యాదులో ఆరోపించారు. ఇప్పటికే నిడిమామిడి పొలంలో 10.89 ఎకరాలు, కొట్లపల్లి పొలంలో 1.44 ఎకరాల మఠం భూముల అడంగల్‌లో తన పేరును అక్రమంగా చేర్చుకున్నారన్నారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి నిర్వహించే కార్యక్రమాలను నిలిపివేసి, ప్రాచీన సంప్రదాయాన్ని, భక్తుల మనోభావాలను కాపాడాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు. ఫిర్యాదుకు 21 అనుబంధ పత్రాలను జత చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నిడిమామిడి జగద్గురు మఠం కార్యదర్శి రత్నకుమార్, గూలూరు మహా సంస్థానం అనుచరుడు వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరా 20 లక్షల రూపాయలతో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్ సెప్టెంబర్ 5 సీమా వార్త** గుంతకల్లు మండలం వెంకటాంపల్లి గ్రామం నందు ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ముందుగా ఎమ్మెల్యే గారికి కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు ముందుగా ఎమ్మెల్యే గారు శ్రీ కదిరిప్ప స్వామి వారిని దర్శించుకున్నారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసినటువంటి తాగునీటి సరఫరా పైపులైన్లు మరియు ట్యాంకుల అభివృద్ధి పనులకు 20 లక్షల రూపాయలతో భూమి పూజ చేశారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వెంకటం పల్లి గ్రామ ప్రజలు మాకు నీటి సమస్య ఉందని తెలపడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి ఈరోజు భూమి పూజ చేయడం జరిగినది పల్లెల అభివృద్ధి జరగాలంటే ఒక కూటమి ప్రభుత్వం తోన సాధ్యమవుతుందని తెలియజేశారు అలాగే త్వరలో స్థానిక సంస్థ ఎలక్షన్లు కూడా వస్తున్నాయి మన కూటమి ప్రభుత్వం తరపున ఎవరు పోటీ చేసిన అఖండ మెజార్టీతో గెలిపించి మన గుంతకల్లు నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు బహుమతిగా అందజేయాలని తెలియజేశారు కూటమి నాయకులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే స్పందించి తాగునీటి సరఫరా మరియు పైపులైన్లు ట్యాంకులకు ఈరోజు భూమి పూజ చేసినందుకు మాకు చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు జరగబోయే స్థానిక సంస్థ ఎలక్షన్లలో కచ్చితంగా గెలిపించుకొని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో వెంకటం పల్లి గ్రామ ప్రజలు మరియు గుంతకల్లు మండలం మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు హాజరు కావడం జరిగింది.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ - ఆనందంలో పాలాభిషేకం



**మడకశిర, సెప్టెంబర్ 5 సీమ వార్త** రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఉపాధ్యాయ లోకంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలపై సీఎం సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇవ్వడంతో, కృతజ్ఞతగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు , మండల విద్యాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి సంయుక్తంగా సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు పట్టిన చీడను వదిలించి, ఉపాధ్యాయులకు న్యాయం చేసిన ఏకైక నాయకుడు చంద్రబాబు . గత ప్రభుత్వం ఉపాధ్యాయులను వేధించింది. కానీ మా కూటమి ప్రభుత్వం వచ్చాక వారి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోంది. ఇది ఉపాధ్యాయ దినోత్సవం రోజున గురువులకు ఇచ్చిన గొప్ప కానుక" అని అన్నారు. కుంచితి ఒక్కలిగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపాధ్యాయులను దేవుళ్లుగా భావిస్తారు. వారి బదిలీలు, పదోన్నతులు, పిఆర్సి వంటి అంశాలపై స్పష్టమైన హామీ ఇచ్చారు. అందుకే ఈ పాలాభిషేకం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూతన్న, లతా రామకృష్ణ, మాలింగప్ప, జోగప్ప, నరసింహప్పా, మూడ్ల గిరియాప్ప, నరసింహమూర్తి, సూర్య ప్రకాష్, రామకృష్ణ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ.

:-ఆర్డీఓ,ఈఆర్వో ఆనందకుమార్.



**పెనుకొండ సెప్టెంబర్ 5 సీమ వార్త.** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం లో శనివారం ఈఆర్వో ఆనందకుమార్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ 2026 ప్రక్రియ లో భాగంగా జులై 31ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. పురుషులు 1,06,871,స్త్రీలు 1,07241ఇతరులు 4,మొత్తం ఓటర్లు2,14,116 ఉన్నారన్నారు. ఓటర్ల జాబితా ను సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద, ఎన్నికల పోర్టల్ లో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓటరుగా అర్హత ఉన్నప్పటికి ఇంకను నమోదు చేసుకోక పోతే అలాగే తప్పోప్పులు ఉంటే నేడు సంబంధిత పత్రాలు బీఎల్వోలకు సమర్పించి సరిచేసుకోవచ్చని తెలియ జేశారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**పెనుకొండ సెప్టెంబర్ 5 సీమవార్త.** పట్టణంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అజ్ఞానం ను తొలగించి విజ్ఞానాన్ని పంచి క్రమశిక్షణ నేర్పి భౌవిషత్ కు బాటలు వేసిన వారే గురువులన్నారు. గురువు లు విద్యార్థులకు జ్ఞానం, విలువలు, వినయం,సంస్కారం నేర్పాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఉల్లాసంగా ఉత్సాహం గా ఉపాధ్యాయులు తమ ప్రతిభని చాటారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన చేశారు. క్రీడలలో గెలు పొందిన ఉపాధ్యాయులకు కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు అరుణ లు బహుమతులు అందజేశారు. అలాగే పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురువును సన్మానించిన జడ్పిటిసి ఉమేష్



**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త** తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును ప్రస్తుత జడ్పిటిసి ఆగలీ ఉమేష్ తన గురువు నారాయణప్పను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తనకు విద్యను అందించడంతోనే తాను ఈ స్థాయికి వచ్చానని ఈ సందర్భంగా మాజీ మండల విద్యాధికారి విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణప్పను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాస్, శివన్న, తదితరులు ఉన్నారు.

# ఎల్‌నినో.. సముద్రంలో పుట్టి ప్రపంచాన్ని వణికించే వాతావరణ విపత్కర పరిణామం





-వర్షాలపై తీవ్ర ప్రభావం..
-వ్యవసాయానికి సవాల్..
-ఉష్ణోగ్రతలకు మరింత ఊతం

**పులివెందుల సెప్టెంబర్ 5 (సీమ వార్త):**సముద్రంలో పుట్టే ఒక వాతావరణ మార్పు.. వేల కిలోమీటర్ల దూరంలోని దేశాల వర్షాలు, ఉష్ణోగ్రతలు, వ్యవసాయం, నీటి లభ్యతను ప్రభావితం చేయగలదా? అవును.. అదే ఎల్‌నినో. పసిఫిక్ మహాసముద్రంలోని భూమధ్యరేఖకు సమీప ప్రాంతాల్లో సముద్ర ఉపరితల జలాలు సాధారణం కంటే వేడెక్కడం, దానికి అనుగుణంగా వాతావరణ గాలుల వ్యవస్థలో మార్పులు చోటుచేసుకోవడాన్ని ఎల్‌నినోగా పిలుస్తారు. ఇది కేవలం సముద్రానికి పరిమితమైన పరిణామం కాదు.. ప్రపంచ వాతావరణంపై ప్రభావం చూపే సహజ ప్రక్రియ. ఎల్‌నినో ఎలా ఏర్పడుతుంది? సాధారణ పరిస్థితుల్లో పసిఫిక్ మహాసముద్రంపై తూర్పు నుంచి పడమర దిశగా వీచే వాణిజ్య గాలులు వెచ్చని ఉపరితల నీటిని ఆసియా వైపు నెట్టుతుంటాయి. దక్షిణ అమెరికా తీరానికి సమీపంలో లోతైన సముద్రంలోని చల్లటి నీరు పైకి వచ్చే ప్రక్రియ కొనసాగుతుంది. అయితే ఈ వాణిజ్య గాలులు బలహీనపడినప్పుడు పసిఫిక్‌లోని వెచ్చని నీరు తూర్పు వైపునకు విస్తరిస్తుంది. ఫలితంగా మధ్య, తూర్పు భూమధ్యరేఖా పసిఫిక్ ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. సముద్రం--వాతావరణం మధ్య జరిగే ఈ పరస్పర చర్యే ఎల్‌నినోకు బలం చేకూరుస్తుంది. ఎన్ని సంవత్సరాలకు ఒకసారి వస్తుంది? ఎల్‌నినోకు ఖచ్చితమైన కాలపట్టిక లేదు. సాధారణంగా 2 నుంచి 7 సంవత్సరాల మధ్య ఒకసారి సంభవిస్తుంది. సగటున చూస్తే సుమారు 3--4 సంవత్సరాలకు ఒకసారి ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడుతుంటాయి. ఒక్కసారి ఏర్పడిన ఎల్‌నినో సాధారణంగా 9 నుంచి 12 నెలల వరకు కొనసాగుతుంది. కొన్ని సందర్భాల్లో మాత్రం దీని ప్రభావం ఎక్కువకాలం కొనసాగిన సందర్భాలూ ఉన్నాయి. అందువల్ల 'ప్రతి మూడు సంవత్సరాలకు కచ్చితంగా ఎల్‌నినో వస్తుంది' అని చెప్పడం సరైంది కాదు. ఇది ప్రకృతి ఆధారిత సముద్ర--వాతావరణ వ్యవస్థలోని సహజ ఊగిసలాట. భారత్‌పై ప్రభావం ఎంత: ఎల్‌నినో పేరు వినగానే భారతదేశంలో ముఖ్యంగా రైతుల్లో ఆందోళన మొదలవుతుంది. కారణం.. ఎల్‌నినో సంవత్సరాల్లో భారత నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే బలహీనపడే అవకాశం ఉండటం. అయితే ప్రతి ఎల్‌నినో సంవత్సరం కచ్చితంగా కరువు వస్తుందని భావించడం కూడా తప్పే. భారత వాతావరణంపై ఎల్‌నినో ప్రభావాన్ని ఇతర సముద్ర--వాతావరణ పరిస్థితులతో కలిపి చూడాలి. భారత వాతావరణ శాఖ వివరాల ప్రకారం 1950 తర్వాత నమోదైన 16 ఎల్‌నినో సంవత్సరాల్లో 7 సంవత్సరాల్లో భారత రుతుపవన వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైంది. ముఖ్యంగా రుతుపవనాల చివరి దశలో, అంటే సెప్టెంబరు వర్షాలపై ఎల్‌నినో ప్రభావం మరింత స్పష్టంగా కనిపించే అవకాశం ఉంది. రైతుపై పడే ప్రభావం వర్షాలు తగ్గితే మొదట దెబ్బతినేది వ్యవసాయమే. వర్షాధార పంటలకు నీటి కొరత ఏర్పడుతుంది. నేలలో తేమ తగ్గడంతో పంటల పెరుగుదల మందగిస్తుంది. పత్తి, పప్పుధాన్యాలు, మొక్కజొన్న వంటి పంటల దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. సాగునీటి వనరులపై ఆధారపడే ప్రాంతాల్లోనూ రిజర్వాయర్లలోకి నీటి చేరిక తగ్గితే భవిష్యత్ సాగుపై ఒత్తిడి పెరుగుతుంది. వర్షాభావం ఎక్కువైతే పశువులకు పచ్చిమేత కొరత, తాగునీటి సమస్య, గ్రామీణ ఉపాధిపై ప్రభావం వంటి పరిణామాలు కూడా చోటుచేసుకోవచ్చు. వర్షం తగ్గడమే కాదు.. వేడి కూడా పెరుగుతుంది. ఎల్‌నినో ప్రభావం కేవలం వర్షాలకే పరిమితం కాదు. భారతదేశంలో ఎల్‌నినో సంవత్సరాల్లో వేడి గాలుల తీవ్రత, హీట్‌వేవ్ రోజులు పెరిగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పరిశోధనలు సూచిస్తున్నాయి. ఎల్‌నినో సంవత్సరాల్లో తీవ్రమైన హీట్‌వేవ్‌లు ఎక్కువగా నమోదైనట్లు అధ్యయనాలు గుర్తించాయి. దీంతో వ్యవసాయంతో పాటు విద్యుత్ వినియోగం, తాగునీటి అవసరం, ఆరోగ్యం, పశుసంవర్ధక రంగాలపై కూడా ఒత్తిడి పెరగవచ్చు. ఎల్‌నినో అంటే కేవలం కరువేనా? కాదు. ఇదే ఎల్‌నినోను అర్థం చేసుకోవడంలో కీలకమైన అంశం. ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలో ఒకే రకమైన ప్రభావం ఉండదు. ఎల్‌నినో ఒక ప్రాంతంలో వర్షాభావాన్ని తెస్తే.. మరో ప్రాంతంలో సాధారణం కంటే అధిక వర్షాలు లేదా తీవ్ర వాతావరణ పరిస్థితులకు కారణం కావచ్చు. ప్రభావం సంవత్సరం నుంచి సంవత్సరానికి కూడా మారవచ్చు. అందుకే ఎల్‌నినోను 'కరువు తెచ్చే ప్రక్రియ'గా మాత్రమే కాకుండా ప్రపంచ వాతావరణాన్ని ఒకేసారి అనేక ప్రాంతాల్లో మార్చగల సముద్ర--వాతావరణ వ్యవస్థగా చూడాలి. ప్రస్తుత పరిస్థితి.. మరింత అప్రమత్తత అవసరం. 2026లో ఎల్‌నినో బలపడుతున్న నేపథ్యంలో భారత్‌లో రుతుపవనాలు, వ్యవసాయం, నీటి వనరులపై దృష్టి పెరగాల్సిన అవసరం ఉంది. ఆగస్టు వర్షపాతంలో లోటు నమోదైందని, సెప్టెంబరు వర్షాలు కూడా సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. ముందస్తు ప్రణాళికే పరిష్కారం: ఎల్‌నినోను ఆపడం మనిషి చేతుల్లో లేదు. కానీ దాని ప్రభావాన్ని ఎదుర్కొనే ముందస్తు ప్రణాళిక మాత్రం సాధ్యమే. వర్షాధార రైతులకు ముందస్తు వాతావరణ సమాచారం అందించడం, తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించడం, చెరువులు--కుంటల్లో నీటి నిల్వలను పెంచడం, భూగర్భ జలాలను సంరక్షించడం, పంటల బీమాను విస్తరించడం వంటి చర్యలు కీలకం. సముద్రంలో కొన్ని డిగ్రీల ఉష్ణోగ్రత మార్పు.. వేల కిలోమీటర్ల దూరంలోని రైతు పొలంలో పంట భవితవ్యాన్ని నిర్ణయించే స్థాయికి చేరుతోంది. అందుకే ఎల్‌నినోను ఒక వాతావరణ పదంగా కాకుండా.. వ్యవసాయం, నీరు, ఆర్థిక వ్యవస్థతో ముడిపడిన హెచ్చరికగా చూడాల్సిన అవసరం ఉంద్గిా

## లిఘనంగా తేదేపా నాయకుడు వేణురెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**వేంపల్లె, సెప్టెంబర్ 05, సీమవార్త :** టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం వేంపల్లెకు చెందిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగధర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు. కేక్ ను టిడిపి నేత టిడిపి కార్యకర్తలు పంపిణీ చేశారు. టిడిపి కార్యకర్త టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి పుట్టిన రోజును కార్యకర్తల మధ్య జరుపు కోవడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, టిడిపి నేతలు యాసిన్, మహబూబ్ బాషా, తక్కెల షరీఫ్, రవి, మహమ్మద్ ఆలీ (సెట్) తో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

విద్యార్థుల విజయం వెనుక గురువుల కృషి ఎంతో ఉంది : డైరెక్టర్ నటరాజేశ్వర రెడ్డి




**తాడిపత్రి, సెప్టెంబర్ 5 - సీమ వార్త సాయంత్రం:** తాడిపత్రి పట్టణంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ గురువులకు పూలమాలలు వేసి, కేకు కట్ చేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో గురువు పాత్ర ఎంతో గొప్పదని, మమ్మల్ని గొప్పవాళ్లుగా తీర్చిదిద్దడానికి గురువులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. మేము ఒక కుటుంబంలా కలిసి ఒక లక్ష్యం వైపు ప్రయాణిస్తున్నామని తెలిపారు. మా గురువులు మాకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైపుణ్యాన్ని, విలువలను నేర్పిస్తున్నారని, వారే మాకు ఆదర్శమని కొనియాడారు. అనంతరం కళాశాల డైరెక్టర్ కె. నటరాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి విజయం వెనుక తల్లిదండ్రులతో పాటు ఒక గురువు కృషి తప్పకుండా ఉంటుందని, గురువులను గౌరవించడం మన సంస్కృతి అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇ.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, గురువు ఎప్పుడూ విద్యార్థి మేలు కోరేవారేనని, గురువుల మెప్పు, ఆశీర్వాదం పొందాలంటే విద్యార్థులు క్రమశిక్షణతో, వినయంతో ఉండాలని సూచించారు. గురువులు చూపిన మార్గంలో నడిచి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**గుంతకల్ సెప్టెంబర్ 5 సీమా వార్త** గుంతకల్ సమాజ నిర్మాణంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎనలేనిదని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కేసీ.హరికుమార్ అన్నారు. శనివారం స్థానిక శ్రీ శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల( అటానమస్) లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ కేసీ హరికుమార్ హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జీవితము అందరికీ ఆదర్శప్రాయమని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కావున ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు. విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావం లాంటి సద్గుణాలు నేర్పే గురువులే సమాజానికి స్ఫూర్తి ప్రధాతలని, కావున సమాజానికి వెలుగులు అందించేది ఉపాధ్యాయులు అని ఆయన అన్నారు. భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దే బాధ్యత గురువులందరిదని,ప్రతి గురువు బాధ్యతతో పని చేయాలన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో మరింత అంకితభావంతో పని చేయాలని, గొప్ప వ్యక్తుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలోని అధ్యాపక బృందాన్ని కళాశాల కరస్పాండెంట్ శాలవులు, పూలమాలతో సత్కరించి బహుమతులును అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి ఉపయోగపడే భావి పౌరులను తీర్చిదిద్దే శిల్పులని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.సురేష్ బాబు అధ్యాపకులు టి. వెంకటరమణ, బసెట్టి క్రిష్టయ్య, ఖాజావలి, నటరాజ్,వరప్రసాద్, కృష్ణానంద విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధానం ఓటరు పై ర్యాలీ




**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త** త్వరలో జరగనిన్న ఎన్నికల విధానం ఓటింగ్ విధానంపై ఆర్డిఓ నాగ ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు తమ ఓటరు ఏ విధంగా వినియోగించుకోవాలా విధి విధానాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పూజారి ముకుంద, ఎన్నికల సిబ్బంది రామకృష్ణ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

- ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**లేపాక్షి సెప్టెంబర్ 5 సీమ వార్త :** మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఏపాక్షి మండలంలోని కోడి పల్లి ఎంపీపీఎస్ పాఠశాల నందు ఆ గ్రామ పూర్వ విద్యార్థులు, జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఆపై భారత జాతికి ఉపాధ్యాయుడుగా రాష్ట్రపతిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అనంతరం జనసేన కార్యకర్తలు చంద్ర, రవిచంద్ర ,నవీన్, గంగరాజు, సాయినాథ్ తదితరులు పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మా నించారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యా ర్థులకు మెరుగైన విద్య అందిస్తున్నట్లు తెలియజేశారు. ఉపాధ్యాయుడు రాష్ట్రపతిగా ఎదిగిన తీరును విద్యార్థ లకు వివరించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో వరుస చోరీలు

- సంఘటనలపై ఆందోళన చెందుతున్న కంచి సముద్రం గ్రామస్తులు



**లేపాక్షి సెప్టెంబర్ 5 సీమ వార్త :** లేపాక్షి మండలం లోని కంచిసముద్రం గ్రామంలోని అయ్య ప్ప స్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండ గులు వరుస చోరీలకు పాల్పడుతున్నారు. ఆలయంలోని వెండి, ఇత్తడి, కంచి పూజా సామాగ్రిని దొంగలుఅపహరించు కెళ్లారు. శనివారం ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులు చోరీ జరిగిన సంఘటనను గుర్తించి ఆలయ కమిటీకి సమాచారం అందించారు. గత 20 రోజుల క్రితం కూడా ఈ ఆలయం లో హుండీలో భక్తులుసమర్పించిన కానుకలను దొంగలు ఎత్తుకెళ్లడం జరిగింది. నెల రోజుల వ్యవధిలో రెండు సార్లు దొంగ తనం జరగడంతో భక్తుల్లో ఆందోళన నెలకొంది. వరుస స్టోరీలు జరుగుతున్న పోలీసులు స్పందించలేదని పలువురు ఆరోపిస్తున్నారు. చోరీకి పాల్పడుతున్న దుండగులను వెంటనే పోలీసులు పట్టుకోవాలని అయ్యప్ప స్వామి భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్ సెప్టెంబర్ 5 సీమా వార్త** గుంతకల్లు మండలం ఎన్ వెంకటం పల్లి గ్రామం నందు ప్రసిద్ధి చెందిన శ్రీమద్ పెద్ద కదిరప్ప స్వామి దేవాలయం ఆవరణంలో 50 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్డును నిర్మించడం జరిగింది.ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గారు మరియు ఆయన సోదరులు గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి నూతన సీసీ రోడ్డును లాంచనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా దేవాలయం ఆవరణలో 50 లక్షల రూపాయలతో సిసి రోడ్డును నిర్మించి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉండాలని అదేవిధంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని ఇకముందు కూడా చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం....



**తనకల్లు, సెప్టెంబర్ 4 సీమవార్త న్యూస్..** తనకల్లు మండల పరిధిలోని స్థానిక తనకల్లు మండలం మండల విద్యాశాఖ కార్యాలయం నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి లలితమ్మ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి చేసిన కృషిని స్మరించుకున్నారు వారి వల్లనే ఈరోజు ఉపాధ్యాయ వృత్తికి ఇంతటి గౌరవప్రదమైన స్థానం దక్కిందని అభిప్రాయపడ్డారు. అనంతరం రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ, మండల విద్యాశాఖకు జిల్లా స్థాయిలో మూడు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం అలాగే మండలంలో 20 మంది ఉపాధ్యాయులు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండల విద్యాశాఖ కు గర్వకారణం అని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాదకృష్ణ చిత్ర పటానికి పూలమాలు వేసి, పూజ కార్యక్రమం నిర్వహించి ఆయన సేవలను ఉపాధ్యాయులు కొనియాడుతూ ఆయనను స్మరించుకోవడం జరిగింది ఈ సందర్బంగా. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నాయకులు మురళీధర్ రావు, ఎస్ టి యు నాయకులు వెంకటేశ్వర్లు, మారుతి కుమార్, మోహన్ , శ్రీనివాసులు, జగదీష్, శివ కుమార్, నాగేంద్ర, యుటిఎఫ్ నాయకులు సంతోష్, గణేష్, కాజా, ఎపి టీ యఫ్ నాయకులు రవికుమార్, రమేష్ రాజు, పి యస్ హెచ్ యం రమణారెడ్డి, రాజారెడ్డి ,రవీంద్ర నాయక్, వై ఆర్ యస్ టీ ఏ అలీ, భయపు రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు నరసింహులు, సిద్ధారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, పద్మశ్రీ, మంజుష, నీరజ, షర్మిల, నస్రిన్, మధురావతి, మెహతాజ్, అమ్మా జాన్ తదితరులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .


## వేంపల్లె ఉర్దూ జూనియర్ కళాశాల ఛైర్మన్ గా మహబూబ్ బాషా



**వేంపల్లె, సెప్టెంబర్ 05, సీమవార్త :** వేంపల్లెలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఛైర్మన్ గా మహబూబ్ బాషా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రవి తెలిపారు. శనివారం వేంపల్లెలోని ఉర్దూ జూనియర్ కళాశాలలో కళాశాల ఛైర్మన్ గా ఎన్నికైన వేంపల్లెకు చెందిన ఎంహెచ్ పిఎస్ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహబూబ్ బాషాను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రవి , కళాశాల సిబ్బంది శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రవి మాట్లాడుతూ ఉర్దూ కళాశాల అభివృద్ధికి నూతన ఛైర్మన్ గా ఎన్నికైన మహబూబ్ బాషా పాటు పడాలని కోరారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధ్యాపకులకు సహకరించాలని కోరారు. అనంతరం నూతన కళాశాల ఛైర్మన్ గా ఎంపికైన మహబూబ్ బాషా మాట్లాడుతూ తన వంతు ఉర్దూ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు కూడ అధ్యాపకులు చెప్పిన విషయాలను నేర్చుకొని కళాశాలకు మంచి పేరు తేవాలని చెప్పారు. అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు కూడ ఉర్దూ జూనియర్ కళాశాలలో చేరేందుకు అవకాశం ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో విద్యాభ్యాస్యం చేసే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం కూడ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉర్దూ కళాశాలలో అన్ని కోర్సులు ఉన్నాయాని కాబట్టి ప్రతి విద్యార్థి ఉర్దూ కళాశాలలో చేరాలని కోరారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో పాటు ల్యాబ్ సౌకర్యం కూడ ఉందని తెలిపారు. అధ్యాపకులు కూడ విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా విద్యా బోధన చేయాలని సూచించారు. అందరి సహకారంతో కళాశాలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు ఉర్దూ అకాడమీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన ఛైర్మన్ గా ఎంపికైన మహబూబ్ బాషాను కళాశాల తరుపున శాలువాతో అధ్యాపకులు, విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ పిఎస్ సభ్యులు సుబహన్, కరీముల్లా, గౌసా, సంధాని, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పైప్లైన్ ఏర్పాటులో వివాదం... ఇరు వర్గాల దాడులు మ్

.... కరావుల పల్లి కాలనీలో ఘటన.. ముగ్గురికి తీవ్రగాయాలు.



**గోరంట సెప్టెంబర్ 5 సీమ వార్త.** మండలములోని కరావులపల్లి కాలనీలో అవినీటి కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ నిర్మాణ పనులు వద్ద ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీయడంతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోన్న సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటనలో కాలనీకి చెందిన తండ్రి కొడుకులు ఆనందప్ప కొడుకు సురేష్ లు మరో వర్గానికి చెందిన మహేష్ లు ఒకరిపై ఒకరు కట్టెలతో దాడి చేసుకోవడంతో తీవ్ర గాయాల పాలయ్యారు.గాయపడ్డ క్షతగాత్రులు గోరంట్ల ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొందారు. గాయపడ్డ వ్యక్తులు తెలిపిన వివరాల మేరకు స్థానిక ప్రజల సౌకర్యం ప్రభుత్వ నిధులతో తాగునీటి పైపులను నిర్మాణ పనులు చేస్తున్న నేపథ్యంలో కుళాయి కనెక్షన్ల విషయంలో ఇరువర్గాల మధ్య వాదోప వాదనలు చోటు చేసుకోవడం ఆపై దాడులు చేసుకున్న ఘటన జరిగినట్లు తెలిపారు.ఈ సంఘటనపై పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉపాధ్యాయులు సేవలు వెలకట్టలేనివి.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం.

ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.






**మడకశిర సెప్టెంబర్ 5 సీమ వార్త** సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఉపాధ్యాయులకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. పట్టణంలోని ఉపాధ్యాయ భవనంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు అక్టోబర్ 2026 నుండి రెండు డిఏలను చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పిఆర్సి కమిషన్ ను నియమిస్తామన్నారు. 2022 సంవత్సరానికి సంబంధించి సరెండర్ లీవ్ . వచ్చే సంక్రాంతికి మీ ఖాతాల్లోకి జమ చేస్తామని తెలిపారు. పోలీసులకు వన్ అండ్ అడిషనల్ సరెండర్ లీవ్ దసరాకు ఇస్తామని హామీ ఇచ్చారు . పెన్షనర్లకు 70 సంవత్సరాలు శాతం ఉన్నవారికి 10 % 75 సంవత్సరాలు దాటిన వారికి ఒక 15% అడిషనల్ క్వాంటం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మడకశిర పట్టణంలోని ఉపాధ్యాయ భవనంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఉపాధ్యాయులు చేశారు .ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులు హారిక.ఇంద్రజ. కౌముది రాము.సురేష్. లత రామకృష్ణ లకు మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి సన్మానించారు. ఉపాధ్యాయులకు శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ :-సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది గురువులేనని కొనియాడారు. అమ్మ నాన్నల తర్వాత గురువు స్థానం చాలా గొప్పది అన్నారు. ఉపాధ్యాయ వృత్తి కే వన్నెతెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఆదర్శనీయమన్నారు. మన యువ నాయకుడు నారా లోకేష్ బాబు విద్యాశాఖ మంత్రి కావడం ఇటు విద్యార్థులకు అటు ఉపాధ్యాయులకు ఎంతగానో తోడ్పడుతూ విద్యారంగాన్ని ఉన్నత స్థాయిలోకి తీసుకెళ్లిన ఘనత లోకేష్ బాబుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ. మండల అధ్యక్షుడు నాగరాజు. ఎంఈఓ శ్రీనివాస భాస్కర్. ఉపాధ్యాయులు యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు భూతన్న. ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి లత రామకృష్ణ, ఎస్ టి ఎ, రమేష్. బీఈడీ అసోసియేషన్,రామకృష్ణ. జోగప్ప. మూడుల గిరియాప్ప, నరసింహప్ప, సూర్య ప్రకాష్, మాలింగప్ప. ఉత్తమ ఉపాధ్యాయులుగా నరసింహమూర్తి. సురేంద్ర. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గురువులకు ఘన సత్కారం.. బాల మేధావిలో సందడి

...డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు



**డి.హిరేహాల్, సెప్టెంబర్ 5 సీమవార్త సాయంకాలం :** మండల పరిధిలోని కల్యం గ్రామం లోని బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమం నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. వన్నూర్ స్వామి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి నుంచి అంచెలంచెలుగా రాష్ట్రపతి స్థాయికి ఎదిగి, భారతీయ విద్యా ప్రాముఖ్యతను ప్రపంచ వేదికలపై చాటిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని 1962 నుంచి దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులు తమ జీవితాలను త్యాగం చేస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే నిస్వార్థ సేవకులని పేర్కొన్నారు. గురువుల పట్ల గౌరవం, భక్తి కలిగి వారి మార్గదర్శకత్వంలో ముందుకు సాగితే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు విద్యార్థులందరూ సమానమేనని, ఎలాంటి పక్షపాతం లేకుండా సమభావంతో వ్యవహరిస్తారని తెలిపారు. విద్యార్థుల తప్పులను సరిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపునకు గ్రామసభ

...సోమలాపురంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపునకు నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న అధికారులు, గ్రామ ప్రజలు



**డి హిరేహ్గల్ , సెప్టెంబర్ 5 (సీమవార్త):** మండల పరిధిలోని సోమలాపురం గ్రామపంచాయతీలో 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు--2026కు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు కోసం శనివారం ఉదయం 10.30 గంటలకు గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎ. బలరామరావు, పంచాయతీ అభివృద్ధి అధికారి షేక్ జీలాన్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభకు గ్రామ ప్రజలు హాజరయ్యారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు తదితర అంశాలపై గ్రామసభలో చర్చించారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ.

ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

చిలకం మధుసూదన్ రెడ్డి.

అనంతరం పక్కనే ఉన్న మసీదు సందర్శన- మసీదు అభివృద్ధికి తోడ్పాటు.





**ధర్మవరం సెప్టెంబర్ 05, సాయంకాలం సీమ వార్త :**ధర్మవరం పట్టణంలోని 28వ వార్డు కేతిరెడ్డి కాలనీలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహాలు ప్రతిష్ఠించుటకు భూమి పూజ మరియు ముస్లిం మైనార్టీల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకశీ మధుసూదనరెడ్డి నవగ్రహాల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కేతిరెడ్డి కాలనీలోని మసీదులో వున్న చిన్న చిన్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వార్డులో పర్యటిస్తూ ప్రజలను కలుసుకుని వారి సమస్యలను ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ కాలనీలలో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని స్థానికులు చిలకం మధుసూదన రెడ్డి దృష్టికి తీసుకురాగా తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మసీదు స్థలంలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభం సమస్యను గుర్తించి, ఏ ఈ నాగభూషణ్ తో మాట్లాడి విద్యుత్ స్తంభాన్ని కొంత పక్కకు జరిపి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే వార్డులోని చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి ఇబ్బందులను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట 28వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆశాభి, వార్డ్ ఇంచార్జ్ సరితాల భాష, జనసేన పార్టీ నాయకులు సరితాల దస్తగిరి, డిష్ రాజు, లోని కోట బాబు, కోటి రాజారెడ్డి, ఎస్ అశోక్,కె రామకృష్ణ, ఎస్ గోపాల్, ఎస్.మహమ్మద్ ఖాన్, చౌడయ్య జనసేన కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ‘విద్యాచక్రం’ సైకిళ్లు పరుగులు..!!







**కళ్యాణదుర్గం, సెప్టెంబరు 5 సీమవార్త** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ‘అమిలినేని విద్యాచక్రం’ పథకం కింద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పుస్తకాల బ్యాగులు భుజాన వేసుకుని కిలోమీటర్ల కొద్దీ నడిచి పాఠశాలలకు వెళ్లడం తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ముఖ్యంగా 9, 10 తరగతులతో పాటు ఇంటర్ చదువుతున్న విద్యార్థులు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ‘విద్యాచక్రం’ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎస్సార్సీ సంస్థ సహకారంతో రూ.5 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలోని విద్యార్థులకు మొత్తం 7,300 సైకిళ్లను అందిస్తున్నామని చెప్పారు. ఈ సైకిళ్ల పంపిణీ వెనుక ఎస్సార్సీ సంస్థతో పాటు అందులో పనిచేస్తున్న సుమారు 7,000 మంది సిబ్బంది కృషి ఉందన్నారు. విద్యార్థుల చదువుకు ఇది చిన్న సహాయం కాదని, వారి ప్రయాణ కష్టాలను తగ్గించి విద్యాభ్యాసానికి మరింత ప్రోత్సాహం అందించడమే లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో ‘అమ్మవడి’ పేరుతో కొంతమందికే ప్రయోజనం కల్పించారని, కూటమి ప్రభుత్వం మాత్రం ‘తల్లికి వందనం’ ద్వారా అర్హులైన విద్యార్థులందరికీ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని పిల్లలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ, విద్యా కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పాఠశాలలు దేవాలయాల వంటి పవిత్ర ప్రదేశాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాలయాల్లో అసాంఘిక కార్యకలాపాలకు ఎలాంటి అవకాశం ఇవ్వబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. పాఠశాలల పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని స్పష్టం చేశారు. హానిమిరెడ్డిపల్లి వద్ద రైతులు ఎదుర్కొంటున్న లోఓల్టేజీ సమస్యపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. అనంతపురం నుంచి వస్తున్న సమయంలో రైతులు రోడ్డుపై ఆందోళన చేస్తున్న విషయాన్ని గమనించి అక్కడే ఆగి వారి సమస్యను తెలుసు కున్నానన్నారు. ఆ సమయంలో వైసీపీ ఇన్‌చార్జి కూడా రైతులతో కలిసి ధర్నాలో ఉన్నప్పటికీ, రాజకీయాలకు అతీతంగా రైతుల సమస్య పరిష్కారమే లక్ష్యంగా సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యను వారం రోజుల్లో పరిష్కరించాలని, రైతులకు లోఓల్టేజీ సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారానికి హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుకు రావడాన్ని రాష్ట్రవ్యాప్తంగా పలువురు అభినందించడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అవసరమైన విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తికాకపోవడం వల్లే కొన్ని ప్రాంతాల్లో లోఓల్టేజీ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇప్పటికే కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, సీఎండీతో మాట్లాడి వాటిని మంజూరు చేయించి పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళ్యాణదుర్గం ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన బీటీపీ ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తూ 2028 నాటికి ప్రాజెక్టులను పూర్తి చేసే లక్ష్యంతో ఇరిగేషన్ క్యాలెండర్‌ను ప్రకటించారని పేర్కొన్నారు. కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. బీటీపీకి నీరు అందించే భగీరథుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలుస్తారని అన్నారు. మహిళలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా రూ.179 కోట్లతో ఇంటింటికీ కుళాయి పథకాన్ని ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. పథకం పూర్తయితే ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీటిని అందించి గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో దాదాపు 3 వేల కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధి అవసరముందని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సహకారంతో ఒక్కో రహదారికి నిధులు మంజూరు చేయిస్తూ పనులు చేపడుతున్నామని, నియోజకవర్గంలోని అన్ని రహదారులను అభివృద్ధి చేసేందుకు సమయం పట్టినా దశలవారీగా పూర్తి చేస్తామని చెప్పారు. కష్టపడి చదివి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారిని అవమానించే విధంగా వ్యవహరించడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణానికి పునాది వంటిదని, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల గౌరవానికి, రైతుల సంక్షేమానికి, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# తక్కువ నీటితో కూరగాయల సాగు

# అధిక దిగుబడులు సాధించవచ్చు

### మల్చింగ్, డ్రిప్, స్ప్రింక్లర్ వినియోగంపై రైతులకు అవగాహన



**తాండూరు :** రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించాలని ఉద్యాన శాఖ అధికారులు సూచించారు.తాండూరు మండలం కొత్తపల్లి రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ ద్వారా రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూరగాయల సాగు, పంటల యాజమాన్య పద్ధతులు, నీటి వినియోగం, ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఉద్యాన శాఖ అధికారిణి అర్చన మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో కూరగాయల సాగు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా మల్చింగ్, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ వంటి ఆధునిక పద్ధతులను వినియోగించడం ద్వారా నీటి వృథాను అరికట్టి, తక్కువ నీటితో పంటలను సమర్థవంతంగా సాగు చేయవచ్చని తెలిపారు.మల్చింగ్ పద్ధతి ద్వారా నేలలో తేమ ఎక్కువ కాలం నిలిచి ఉండటంతో పాటు కలుపు మొక్కల నియంత్రణకు కూడా ఉపయోగపడుతుందని వివరించారు. డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా పంటకు అవసరమైన నీటిని సమర్థవంతంగా అందించడంతో నీటి పొదుపుతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా కూరగాయల సాగు చేపట్టే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా వివిధ పథకాల కింద సబ్సిడీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని అర్చన వివరించారు. అర్హత కలిగిన రైతులు ఈ సబ్సిడీ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారిణి కె. సుష్మా రైతులకు ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. పంటకు అవసరమైన పోషకాలను గుర్తించి, భూసారానికి అనుగుణంగా ఎరువులను సరైన మోతాదులో, సరైన సమయంలో వినియోగించాలని సూచించారు. అధికంగా ఎరువులు వినియోగించడం వల్ల సాగు ఖర్చులు పెరగడంతో పాటు నేల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు.రైతులు వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు సూచించే శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ సాగు చేపట్టాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్, ఎంబడి శ్వేత రాణి, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ వెంకటేష్, మ్యాట్రిక్స్ ఎఫ్ఈ కిరణ్ పాల్గొన్నారు.

## హెచ్ సిద్దాపురం జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

... సిద్దాపురం జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పదో తరగతి విద్యార్థులు.



డీ.హిరేహాల్, సెప్టెంబర్ 5 సీమవార్త సాయంకాలం : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని డీ.హిరేహాల్ మండలం హెచ్ సిద్దాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. విద్యార్థుల సన్మానంతో ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల్లో వెలుగులు నింపేది గురువే..!!

-మొదటిపేజీ తరువాయి

ఏటా పారదర్శక పద్ధతిలో డీఎస్సీ (ఖాజ) నియామకాలు చేపడుతోందని తెలిపారు. ఆదర్శవంతమైన విద్యార్థులను తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ‘తల్లికి వందనం’ ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఆర్థిక సాయం అందిస్తున్నామని, అలాగే ‘డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం’ ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని వివరించారు.కేవలం పాఠ్యాంశాలే కాకుండా విలువల కూడిన విద్యను పిల్లలకు అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు.

**54 మందికి సత్కారం...**

విద్యాబోధనలో విశేష ప్రతిభ కనబరిచిన జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన 54 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు వేదికపై ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారాలను ప్రదానం చేసి, శాలువా మరియు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌జేడీ కె. శామ్యూల్, డీఈఓ జి. కృష్ణప్పలతో పాటు విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు,కూటమి ప్రజా ప్రతినిధులు లక్ష్మీనారాయణ,కాలే నాయక్,పత్తి చంద్రశేఖర్ ,పర్వీన్ భాను ,యశోద రాయుడు,శ్రీనివాసులు ,వెంగమేష్ చౌదరి,మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్,సామకోటి ఆదినారాయణ ,రిటైర్డ్ హెచ్ఎం లక్ష్మన్న, విద్యాశాఖ అధికారులు అశోక్కుమార్ ,జయచంద్ర,చంద్రశేఖర్ ,ఆర్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీ నుంచి వచ్చిన విష్ణుకు.. గల్లీలో ఘన స్వాగతం..!!



-మొదటిపేజీ తరువాయి



నిమ్మల శ్రీధర్, డీలర్ అజంతుల్లా, పసుపులేటి శ్రీనివాసులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీపతి, రోహిత్, సుబహన్,విక్రమ్ లు గజమాలతో సన్మానించారు.

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో సత్కారం ...**

జాతీయస్థాయిలో బిజెపిలో పదవి పొందిన విష్ణువర్ధన్ రెడ్డిని గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్ నేతృతంలో ఘనంగా సత్కరించారు. ఇందులో జిల్లా నాయకులు చిలమత్తూరి వెంకటేష్, చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు, శ్రీరాములు, గాజుల రమేష్ తదితరులు పూల మాలలు చాలువాలతో ఘనంగా సత్కరించారు. భారతీయ జనతా పార్టీలో కష్టపడే కార్యకర్త గల్లీలో ఉన్న అధిష్టానం గుర్తించి ఢిల్లీ స్థాయికి చేరుతుందని అందుకు నిదర్శనమే నాలాంటి కార్యకర్తని విష్ణువర్ధన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు , సింగిల్ విండో డైరెక్టర్ పూల గంగాధర్,కొర్రు ఆంజనేయులు, తుకారాం, వెంకటాచలం, శంకర, శంకర్ రెడ్డి, నాగరాజు యాదవ్,ముంతాజమ్మ, హరీష్, కాటేపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్

### పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ

**మహబూబ్ నగర్ :** విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు.తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు.విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు చాలా బాధ కలిగించిందన్నారు.కార్యక్రమానికి ముందు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో